www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 16 ఆగస్టు 2024
5
అన్నమయ్య

పారదర్శకమైన సేవలందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

దేశభక్తి స్ఫూర్తి క్రమశిక్షణ, అంకితభావంతో ప్రజలకు పారదర్శకమైన సేవలందించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం కలెక్టరేట్లో కలెక్టర్ శ్రీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. దేశ స్వాతంత్రం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను, లక్ష్యాలను స్వీకరించి దేశభక్తి స్ఫూర్తితో అదే బాటలో పయనించాలన్నారు. ముందుగా జెసి ఆదర్శ రాజేంద్రన్ కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, కలెక్టరేట్ ఎఒ నాగభూషణం, సమాచార శాఖ డిఐపిఆర్ఒ భరత్ కుమార్ రెడ్డి, డిపిఆర్ఒ పురుషోత్తం, సర్వే శాఖ ఎడి జయరాజ్, టూరిజం అధికారి నాగభూషణం, కలెక్టరేట్లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జెండా ఎగురవేస్తున్న కలెక్టర్

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి, రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కలెక్టర్ శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం అన్నమయ్య జిల్లాలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేశారు. వ జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు సందేశమిచ్చారు. వివిధ శాఖలు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనలో ముందంజలో ఉన్నామన్నారు. అభివృద్ధిలో జిల్లాను అగ్రపథంలో నిలిపేందుకు అందరం అంకితభావంతో కృషి చేద్దామని తెలిపారు. పట్టణ ప్రాంత పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నక్యాంటీన్‌లను వీళ్లంత త్వరలో దశలవారీగా ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులలో నైపుణ్యాల పెంచే వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చర్య లు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లాలో సగటు భూగర్భ జల నీటిమట్టం 2023 జూలైలో 3.29 మీటర్లు ఉండగా ఈ సంవత్సరం జులై మాసానికి 0.05 మీటర్లు భూగర్భ జలమట్టం పెరిగి 3.24 మీటర్లుగా నమోదు అయిందన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ గాను రూ.21 కోట్ల రాయితీతో 72,793 మంది రైతులకు 55 వేల క్వింటాళ్లు వేరుశనగ విత్తనాలను రూ.94 లక్షల రాయితీతో 5,980 మంది రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు, జన్మము జీలగ, పిల్లి పెసర అందించమన్నారు. జిల్లా కేంద్రంగా ఏర్పడిన రాయచోటి పట్టణాన్ని ప్రభుత్వ సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. అన్నమయ్య జిల్లాలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్న ఎంపీ, శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీలకు ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులను అభినందనలు తెలిపారు.

పోలీసు గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

సిటిజన్లకు సన్మానం : స్వతంత్ర సమరయోధులు క్రీస్తు శేషులు యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి కుమారుడు శివరామరెడ్డి, రామాపురం మండలం శుద్ధ మల్లకు చెందిన నాగమ్మలను సత్కరించారు.

పోలీసు జాగిలాల విన్యాసం : 'రాజా, జూలీ, జాకీ, మ్యాగీలు' చేసిన హార్డిల్ జంప్, అగ్నిప్రమాద సమయాలు, నేరస్తులు వదిలి వెళ్లిన వస్తువులను పట్టుకోవడం, పేలుడు పదార్థాలను, నేరస్తులను గుర్తించడం, ఎర్రచందనం వాహనాల గుర్తింపు, స్టంట్ జంప్, తదితరాలు చూపర్లను సంభ్రమాశ్చర్యాలకు గురి చేయగా ప్రతి ఒక్కరూ చప్పట్లతో అభినందించారు.

శకటాలు ప్రదర్శనలు : జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించేలా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రగతి శకటాలను ప్రదర్శించడం జరిగింది. ఇందులో మైన్ ప్రొటెక్టెడ్ వాహనాలు, వ్యవసాయ శాఖ,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్, జిల్లా విద్యాశాఖ - సమగ్ర శిక్ష రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా), గ్రామీణ నీటి సరఫరా సంస్థ (ఆర్డబ్ల్యూఎస్) శాఖ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, 108, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్, ఉద్యానవన, సూక్ష్మ నీటిపారుదల శాఖ ప్రగతి శకటాలను ప్రదర్శించాయి.

రూ.267.99 కోట్ల విలువైన ఆస్తుల పంపిణీ : వవధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించిన అనంతరం రూ.267.99 కోట్ల విలువైన ఆస్తులను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందులో డిఆర్‌డిఎ శాఖ ద్వారా బ్యాంకు లింకేజీ, ఉన్నతి, స్త్రీ నిధి మహిళల జీవనోపాదుల నిమిత్తం 4422 మంది లబ్ధిదారులకు రూ.264.38కోట్లు, పరిశ్రమల శాఖ తరపున స్టాండ్ అప్ ఇండియా, పిఎంఇజిపి కింద రూ.3.55 కోట్లు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ద్వారా 18 మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణం వీల్ చైర్లు వినికిడి యంత్రాల కింద రూ.6.25 లక్షలు పంపిణీ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమాలు ముగిశాయి.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: దేశ సైనిక పాటవాన్ని ప్రదర్శిస్తూ కలికిరి సైనిక్ స్కూల్ చేసిన నృత్యాలు దేశభక్తిని ప్రేరేపించాయి. సంబేపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలు జయహో చక్ దే ఇండియా పాటలకు ఎంతో ఆత్మ విశ్వాసంతో పిరమిడ్ ఆకృతిలో చేసిన విన్యాసాలు,సుండుపల్లె కేజీబీవీ పాఠశాల విద్యార్థులు పాడవోయి భారతీయుడా అంటూ దేశభక్తిని ప్రదర్శిస్తూ చేసిన బృంద నృత్యం ఆకట్టుకున్నాయి. జెఎన్టియు ఎస్ కలికిరి విద్యార్థినిలు దేశ సరిహద్దుల్లో ప్రాణాలొడ్డి రక్షణగా నిలుస్తున్న సైనికుల వీరోచిత విన్యాసాలను ప్రదర్శించిన తీరు ప్రశంసలు అందుకుంది. చిన్నమండెం మండలం మల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినులు దేశ్ రంగీలా పాటకు చేసిన నృత్యం అందరిలో ఉత్సాహాన్ని నింపింది.అనుకోకుండా ఎప్పుడైనా అగ్ని ప్రమాదాలకు గురి అయినపుడు వాటిని ఆర్పేందుకు అగ్నిమాపక శాఖ వారు చూపిన సాహసం, విన్యాసాలు అబ్బురపరచి ఆకట్టుకున్నాయి.

మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

మంత్రి క్యాంపు కార్యాలయంలో..: స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయ సాధనలో మనం ముందుకు సాగాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ఉదయం మంత్రి జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని వారి త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. మనమందరం వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనలో ముందుకు సాగాలన్నారు.

సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్‌పి

విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

మంత్రికి ఇచ్చేందుకు పూలబొకే తీసుకుకుంటున్న పోలీసు జాగిలం

స్వయం సహాయక సంఘాల మహిళలకు చెక్‌ను అందజేస్తున్న మంత్రి, కలెక్టర్

మంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డిఆర్‌ఒ సత్యనారాయణ

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో, స్వచ్ఛంద సంస్థ ద్వారా సమాజానికి ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి, పోలీసు శాఖలోని సిబ్బంది, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుస్కరించుకుని ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. గురువారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. మంత్రితో పాటు కలెక్టర్ శ్రీధర్, ఎస్‌సి విద్యా సాగర్ నాయుడు, జెసి ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల అధిపతులు ఉన్నారు.

వర్గీకరణ వద్దంటూ కళ్లకు గంతలతో నిరసన

ప్రజాశక్తి-పీలేరు

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మాలమహానాడు ఆధ్వర్యంలో నాయకులు కళ్లకు గంతలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పీలేరు అంబేద్కర్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, మాలమహానాడు మండల ఉపాధ్యక్షులు బద్ది భానుప్రకాష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు కళ్లకు నల్ల గంతలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఓ పక్క మతం పేరిట దాడులు, ముస్లింలపై ఆంక్షలు, మరోపక్క దేశవ్యాప్తంగా కుల మతాల పేరిట దాడులు, హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నా స్పందించని కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అంశంలో గతంలో సుప్రీంకోర్టు వర్గీకరణ అంశం రాష్ట్రాల వారీగా చేయడం కుదరదని మెజారిటీ పార్లమెంట్ సభ్యులు ఆమోదం తెలపాలని చెప్పినప్పటికీ తిరిగి అదే సుప్రీంకోర్టు మాల మాదిగలను విడగొడుతూ దళితులకున్న రిజర్వేషన్స్ ఎత్తివేసే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేయటం వారి కుల, మతోన్మాద అహంకారానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకులు, కె.రెడ్డి రాణి, మాలమహానాడు నాయకులు ధనాసి వెంకట్రామయ్య, దుబ్బా రామ్ మోహన్, దప్పేపల్లి ఆనంద్, గుర్రం లోకనాథం, ద్వారక, దప్పేపల్లి సురేంద్ర, మద్దెల బాలగంగాధర్, పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న నాయకులు

న్యాయస్థాన భవనాల నిర్మాణానికి కృషి

- ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరుకు మంజూరైన న్యాయస్థాన భవనాల నిర్మాణం పనులు త్వరగా ప్రారంభం అయ్యేందుకు తన వంతు కృషి అందిస్తానని చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.భీమారావు తెలిపారు. న్యాయమూర్తి గురువారం పీలేరు కోర్టు సముదాయాన్ని సందర్శించారు. ఈ సందరరేగా న్యాయమూర్తి న్యాయవాదులతో జరిపిన సమావేశంలో మాట్లాడుతూ స్థానిక మదనపల్లి మార్గంలో న్యాయస్థానాల భవనాలు నిర్మాణానికి 2.27 ఎకరాల స్థలం ఎంపిక చేయబడడం జరిగిందని, అందులో భవనాల నిర్మాణం కోసం రూ.17.50 కోట్లు నిధులు కూడా మంజూరయ్యాయని, త్వరలోనే నిధులు కేటాయింపు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం రెవెన్యూ భవనంలో 11వ అదనపు జిల్లా న్యాయస్థానం, పాత భవనాల్లో జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ భవనాల్లో న్యాయస్థానాల నిర్వహణకు తగిన సౌకర్యాలు లేనందున కొత్త భవనాల నిర్మాణాలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటి నిర్మాణానికి స్థానిక న్యాయవాదులు కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాత భవనాలకు మరమ్మతులు జరిగే వరకు ప్రత్యామ్నాయ భవనాల కోసం అన్వేషించాలని సూచించారు. అందులో భాగంగా పట్టణంలోని మదనపల్లి మార్గంలోని ప్రభుత్వ పాలసీతలీకరణ కేంద్రాన్ని, తిరుపతి మార్గంలోని శ్రీకృష్ణదేవరాయ నూనెవిత్తుల కర్మాగారాన్ని న్యాయమూర్తులు పరిశీలించారు. దెబ్బతిన్న న్యాయమూర్తుల నివాస భవనాలను కూడా చూశారు. వీటి స్థితిగతులపై స్థానిక రోడ్లు భవనాల సుజాతతో న్యాయమూర్తులు చర్చించారు. ముందుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పీలేరు లో న్యాయమూర్తులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పీలేరు పదకొండవ వాదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ రావు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి పద్మజ, పీలేరు సీనియర్ సివిల్ జడ్జి కె.రవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బిసి పురుషోత్తం రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఆర్అండ్‌బి అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు పాత భవనాలను పరిశీలిస్తున్న జిల్లా జడ్జి

'సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయండి'

ప్రజాశక్తి-రాయచోటి

సమన్వయంతో జిల్లా యంత్రాంగమంతా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ బంగ్లాలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కన్నుల పండువగా అట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులందరూ సమన్వయంతో విజయవంతం చేసినందుకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంగా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఓ ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో సమర్థవంతంగా పని చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకు ప్రతి అధికారి సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు. తేనేటి విందులో కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, రైల్వేకోడూర్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మెగా స్వరూప్, రాజంపేట సబ్ కలెక్టర్ నౌదియా, రాయచోటి ఆర్‌డిఒ రంగా స్వామి, డిఆర్ఒ సత్యనారాయణ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అట్ హోమ్ కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యేలు కలెక్టర్, ఎస్‌పి, జెసిలు

రక్తదానం ప్రాణదానంతో సమానం : మంత్రి

ప్రజాశక్తి-రాయచోటి

అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మహోత్తర పుణ్యకార్యమని, రక్తదానం ప్రాణదానంతో సమానమని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హఫీజ్ సయ్యద్ ఫౌండేషన్ వారు స్థానిక ఉర్దూ పాఠశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని దానాలకన్నా రక్తదానం ఎంతో మహోత్తరమైన పుణ్యకార్యమని పేర్కొన్నారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమని ఆపత్కర పరిస్థితులలో ఉన్న వారికి రక్తం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మదనపల్లె టూటౌన్ సిఐగా రామచంద్ర

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె రెండో పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా కె.రామచంద్ర గురువారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ సిఐల బదిలీలు నియామక ఉత్తర్వులను ఇటీవల జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మదనపల్లె రెండో పట్టణ సిఐగా పనిచేసిన యువరాజు బదిలీపై రాయచోటి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో సిఐగా రామచంద్ర నియమితులై బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వచ్చి తనను సంప్రదించవచ్చన్నారు.

ఘనంగా సుధాకర్ నాయుడు పుట్టినరోజు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్ నాయుడు సేవలు అమోఘమని పలువురు పేర్కొన్నారు. గురువారం సుధాకర్ నాయుడు జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే షాజహాన్ బాషాతోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి టిడిపి సమన్వయకర్తగా సుధాకర్ నాయుడు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలను ముందుండి నడిపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్ద తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. పార్టీ అభ్యున్నతికై నిరంతరం కృషి చేస్తున్న సుధాకర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, మహేంద్ర, రఘు, రఫీ, అనంతనాగ్, వినోద్ పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

రైల్వేకోడూరు : జాతీయ జెండాను చూపుతున్న ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్

పీలేరు :జాతీయ నాయకుల వేషధారణలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

బి.కొత్తకోటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బాస్ నాయకులు

స్వాతంత్ర్య వేడుకల్లో వక్తలు

వాడవాడలా ఎగిరిన త్రివర్ణ పతాకం

మనందరం సంతోషంగా ఉన్నామంటే ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే కారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం జిల్లా వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మూడు రంగుల జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అశువులుబాసిన నాయకులను స్మరించుకున్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కలకడ : 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఫణికుమార్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, ఎంపిడిఒపరమేశ్వర్ రెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందం చేశారు. జడ్‌పి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు సరస్వతి,ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ మలం షావలి ,కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ అనిత, అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో జెండా ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు. **పీలేరు:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పీలేరు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానాలు, పోలీస్ స్టేషన్లలో జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలను చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక కోర్టు సముదాయంలో 9వ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పద్మ, సీనియర్ సివిల్ జడ్జి కె. రవి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, బాలకృష్ణనాయుడు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ భీమేశ్వరరావు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఓ ఉపేంద్ర రెడ్డి, ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలోఇఇ, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు వగళ్ళ చంద్రారెడ్డి, విశ్రాంత సైనికోద్యోగుల సంఘం కార్యాలయంలో సంఘ నాయకులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. విద్యా సంస్థల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. సాధన చిల్డ్రన్స్ అకాడమీ కరస్పాండెంట్ వినుత ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ నాయకుల ఆహార్యంలో 150 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేశారు. **నిమ్మనపల్లి :** అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ధనంజయలు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి, ఎంపిడిఒ రమేష్‌బాబు జెండాను ఆవిష్కరించారు. ఎస్ఐ లోకేష్‌రెడ్డి, ఎంఇఒలు పద్మావతి, నారాయణ, మండల అధికారులు వారి కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరిఁచారు. **మదనపల్లి :** మదనపల్లె సమీపంలోని అంగళ్ళు మిట్స్ ఇంజి నీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ దిన దినాభివృద్ధి చెందుతుందని అన్నారు. కంప్యూటర్ యాప్స్‌లో యుపిఐ, ఆధార్ యాప్స్ ప్రభంజనం సృష్టించాయని అన్నారు. మన మహిళలకు ప్రత్యేక గౌరవం ఉందని, ప్రతి రంగం లోను మహిళలు ఎంతో ముందు ఉన్నారని అన్నారు. ఎన్‌సిసి మహిళా విభాగంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలని తెలిపారు. విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఇంటర్న్‌షిప్‌లో చేయాలని, యువత అన్ని రంగాలలోను విజయం సాధించాలని అన్నారు. కార్యకమం లో నాదెళ్ల ద్వారకనాథ్, ప్రెసిడెంట్, ఆర్‌ఆర్‌ఆర్ అకాడమీ కలశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి.యువరాజ్, ఫిసికల్ డైరెక్టర్ దామోదరన్, ఎన్‌ఎస్‌ఎస్ లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.**కలికిరి:** మండలంలో వాడవాడలో మొవ్వన్నెల జెండా రెపరెపలాడింది. సిఆర్‌పిఎఫ్ సిఐఎటి-3 ఆధ్వర్యంలో సిఆర్‌పిఎఫ్ డిఐజి అనుపంశర్మ, నేరజ్ కుమార్ పాండే జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ రక్షణలో సిఆర్‌పిఎఫ్ పాత్ర గురించి జవాన్లకు వివరించారు. సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ సిఎస్ పరదేశి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులచే సైనిక వందనం స్వీకరించారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో జెండాను ఎగురవేసి జండా వందనం చేశారు. కలికిరి పోలీస్ స్టేషన్‌లో సిఐ రెడ్డిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఎంపిడిఒ గంగయ్య, తహశీల్దార్ మహేశ్వరిబాయ్, జమ-అయితే-ఉల్మాయేహింద్ జిల్లా అధ్యక్షుడు ముస్తఫా హాజరత్ ఆధ్వర్యంలో కలికిరి క్రాస్ రోడ్ లోని జామియా మసీదుగాలో, ప్రభుత్వ వైద్యశాల కలికిరిలో డాక్టర్ పవన్, మేడిగుర్తి సిహెచ్‌లో డాక్టర్ చిన్నారెడ్డప్ప ప్రభుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాలల్లో, జెఎన్‌టియులో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం , ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ బయన్న ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. **వీరబల్లి :** మండలంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రెడ్డయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి మండల నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఎంపిడిఒ మల్లీశ్వరి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు శ్రీధర్‌రెడ్డి, వైసిపి మండలనాయకులు, వీరనాగిరెడ్డి, టిడిపి నాయకుల వెంకటేష్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రెడ్డయ్య, స్కూల్ చైర్మన్ విద్యార్థులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :**ఈనెల 12వ తేదీ నుంచి 14వ తేదీ అర్ధరాత్రి వరకు ముందస్తు వేడుకలు నిర్వహించగా, బ్రిటిష్ వాళ్లు అర్ధరాత్రి 12:33 గంటలకు స్వాతంత్ర్యం ఇవ్వడంతో సరిగ్గా అదే సమయానికి మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా జెండాను ఎగరవేసి స్వాతంత్ర వేడుకలను ప్రారంభించారు. టిప్పు సుల్తాన్ మైదానంలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకలు అన్ని వర్గాల వారిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా టిటిడి ఆస్థాన గాయకురాలు శోభరాజ్ ఆలపించిన గేయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ విద్యాసంస్థల నుంచి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి చేసిన మిమిక్రీ అలరింపజేసింది. కార్యక్రమంలో పట్టణంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల అధినేతలు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రయివేట్ అధికారులు, ప్రజా సంఘాల నాయకులు అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **మునిగోపాల్ కృష్ణ దంపతులకు సన్మానం..**సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక జిఆర్‌టి హైస్కూల్‌లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మునిరత్నమయ్య మాట్లాడుతూ జాతీయగీతం బెంగాల్ నుంచి ఆంగ్లంలోకి తర్జుమా చేసి ఘనచరిత్ర మదనపల్లికి ఉందన్నారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో మునిగోపాలకృష్ణ సేవలను గుర్తించి వారి దంపతులకు ఎన్‌టిఆర్ లెజెండరీ నంది అవార్డు- 2024 అందుకోవడం పట్ల వారికి సభ్యులందరూ దుశ్యాలువా, పూలమాలతో పాటు నంది అవార్డుతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారని అన్నారు. వయస్సు పైబడిన ఇప్పటికి ముని గోపాలకృష్ణ దంపతులు చేస్తున్న సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జగన్ మోహన్, అసోసియేషన్ కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి ఉస్మాన్ సాహెబ్, ఉపాధ్యక్షులు శకుంతలమ్మ, ధనలక్ష్మి, సరస్వతమ్మ, సలహాదారులు ప్రొఫసర్ శ్రీనివాసులు, డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు, ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు. **కాంగ్రెస్ ఆధ్వర్యంలో..**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండా ఎగుర వేశారు. **చిన్నమండెం :** మండల పరిధిలోగల 13 పంచాయతీలలోనూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకొని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, పోలీసు స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. తహశీల్దార్ నరసింహులు, ఎంపిడిఒ దివ్య, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ రమేష్ కస్తూరిబా పాఠశాల నందు స్కూల్ కమిటీ చైర్మన్ రామచంద్ర, పిన్సిపల్ అరుణలు పాల్గొని జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. **తంబళ్లపల్లి:** స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో స్థానిక న్యాయమూర్తి ఉమర్ ఫరూక్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహాను అమరవీరుల త్యాగఫలమై స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశం భక్తి కలిగి దేశాభివృద్ధికి కృషి చేయా లన్నారు తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ హరిప్రసాద్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అనసూయమ్మ, ప్రభుత్వా సుపత్రిలో మెడిక ల్ ఆఫీసర్ వెంకటరామయ్య, ఎంఆర్‌సిలో ఎంఇఒ త్యాగరాజు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకట శివకుమార్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. కస్తూర్బా ఉన్నత పాఠశాలలో బాలికలు ప్రదర్శిఁచిన దేశ నాయకుల వేషధారణ ఆకర్షనీయంగా నిలిచింది. భరతమాతగా నాగవైష్ణవి, అంబేద్కర్‌గా భవిత, సర్దార్ వల్లభాయ్ పటేల్ గా హారిక,మహాత్మా గాంధీగా షార్య, భగత్‌సింగ్‌గా విష్ణు ప్రియ, నెహ్రూగా పవిత్ర లు వేషధారణలో పలువురికి ఆకర్షణగా నిలిచారు. **రామసముద్రం:** మహనీయులు త్యాగ ఫలమే నేడు దేశ వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారని ఎంపిపి కుసుమకుమారి అన్నారు.మండల కేంద్రంలోని ఎంపిడిఒ, ఎంఇఒ, ఉపాధిహామీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రతి ఒక్కరూ మహనీయులను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రమణారెడ్డి పాల్గొన్నారు. **స్వాతంత్ర్య సమరయోధుని విగ్రహావిష్కరణ..** మండల కేంద్రంలోని జడ్‌పి హైస్కూల్లో స్వాతంత్ర సమరయోధులు శ్రీనివాసరావు విగ్రహాన్ని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చేతుల మీదుగా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో శ్రీనివాసరావును దాదాపు 40 రోజులు ఆంగ్లేయులు ఆయన్ని కారాగారంలో బందించారని తెలిపారు. నాడు మన దేశం నుంచి ఆంగ్లేయుల్ని తరిమికొట్టిన సందర్భంలో నాడు మహాత్మా గాంధీజీ చాచా నెహ్రూ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికులు శివ శంకరయ్యను ఘనంగా సన్మానించారు. **లక్కిరెడ్డిపల్లి :** మండల పరిధిలో వాడ వాడల స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో మువ్వన్నెలా జెండాను రెపరెపలాడించారు. మండల పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో పాఠశాల కమిటీ చైర్మన్ శివమ్మ త్రివర్ణ పథకాన్ని పతాకాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాఠశాల కమిటీ చైర్మన్ బాబు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంఇఒ కార్యాలయంలో చక్రినాయక్, మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో భూదేవి, లక్కిరెడ్డిపల్లి ఎంపిపి, పాఠశాల కమిటీ చైర్మన్ ప్రమీల, జెండా వందనం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆరిపుల్లా, నాయకులు డాక్టర్ షఫీ నాయక్, జైచంద్రారెడ్డి, మసూద్, షేక్ రఫీక్ పాల్గొన్నారు.**రాయచోటి టౌన్ :** స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులును స్మరించుకుని, వారి బాటలో నడవాలని కోరారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచి పెట్టారు. కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్‌బాషా, కొలిమి చాన్‌బాషా, రౌనక్, గౌస్ ఖాన్, ఫయాజ్ అహమ్మద్, అల్తాఫ్, మురికినాటి వెంకట్రామిరెడ్డి, సుగవాసి శ్యామ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, బిసి సెల్ విజయ భాస్కర్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,జనతా బషీర్ పాల్గొన్నారు.

కలిరికి : సైనిక వందనం స్వీకరిస్తున్న డిఐజి అనుపంశర్మ

మదనపల్లి: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, నాయకులు

మదనపల్లి :జెండా వందనం చేస్తున్న మిట్స్ కరస్పాండెంట్ విజయభాస్కర్ చౌదరి

పేరు మార్పు

షేక్ బేగం అను నేను నా పేరు మార్చుకుంటున్నాను.నా భర్త షేక్ అల్లాబకష్, ఇంటి నెంబర్ 13/77,మహమ్మద్ పురా విధి, రాయచోటి పట్టణం, అన్నమయ్య జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో నివాసం ఉంటున్నాను. నేను ఇప్పటి వరకు షేక్ బేగం గా వాడుకలో ఉన్న నా పేరును షేక్ బేగమున్నిసా గా మార్చుకున్నాను.ఇక నుండి నా పేరు షేక్ బేగమున్నిసా గమనించగలరు.

మహారాజశ్రీ రాజంపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ ఊకోర్టులో

ఐ.ఏ నెంబర్. 14/2023

ఓ.ఎస్ నెంబర్ 5/2023

షేక్ మహబూబ్ జాన్, W/o మహబూబ్ భాషా, విద్యుత్ నగర్, రాజంపేట పోస్టు & మండలం, అన్నమయ్య జిల్లా. ...వాది

Vs

(D-2) షేక్ నసీబ్ జాన్, W/o మహబూబ్ బాషా, భారత్ సినిమా థియేటర్ దగ్గర, ప్రొద్దుటూరు పోస్టు & మండలం, కడప జిల్లా. ...ప్రతివాది

2వ ప్రతివాదికి నోటీసు

మీ పెద్దల ఆస్థికి సంబందించిన ఆస్థి భాగ పరిష్కార నిమిత్తం, వాది మీ పైన పై తెలిపిన దావా పై కోర్టులో దాఖలు చేసి, ఐ.ఏ నెంబర్ 14/2023 లో టెంపరరీ ఇంజక్షన్ కోరుతూ పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. మీకు సదరు రాజశ్రీ కోర్టు నుండి నోటీసు పంపినా మీరు కోర్టుకు హాజరు కాలేదు. సదరు కేసు పై కోర్టులో 28-08-2024న ఉదయం 10:30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు పై కోర్టులో స్వయంగా గాని, ప్లీడర్ ద్వారా గాని హాజరై జవాబు దాఖలు చేసుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల సదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//

ఎస్. కృష్ణ కుమార్,

ఎస్. గిరీష్ కుమార్,

న్యాయవాదులు,

రాజంపేట.

మదనపల్లి : విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తున్న ప్రిన్సిపల్

విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు టిడిపి నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డినగదు బహుమతిని అందించారు. మొదటి బహుమతిగా రూ.5వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3వేలు, తృతీయ బహుమతిగా రూ.2వేలు నగదును విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. **మదనపల్లె అర్బన్ :** కృష్ణారెడ్డి కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి అధ్యక్షతన కృష్ణారెడ్డి కళశాలలో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులను స్మరించుకున్నారు. జాతీయ జెండాను ఎగురవేసి జెండావందనం గావించారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డులను పొందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయు రంగనాథ్, వెంకటరత్నం లు కళాశాలకు రూ.2 లక్షల స్థిరనిధి, జివి ప్రసాద్ రూ10 వేలు, శ్రీరెడ్డి సిద్ధార్థ కళాశాల సివిక్స్ లెక్చరర్ రామకృష్ణ రూ. 5వేలు అందించారు. దాతలు ఇచ్చిన నగదుతో పాటు, స్థిరనిధితో వచ్చిన వడ్డీని కలుపుకుని వివిధ గ్రూపుల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు ఋషిత, వంశీకృష్ణ, గాయత్రి, వికేష్‌బాలాజి, మహేంద్ర, అల్లాబకాష్ జున్, గుణశ్రీలకు కళాశాల ప్రిన్సిపల్ నగదు బహుమతులను అందజేసారు.

చెట్లు మానవాళి మనుగడకు మెట్లు

ప్రజాశక్తి-నందలూరు :చెట్లు మానవాళి మనుగడకు మెట్లు అని..ప్రతి ఒక్కరూ చెట్లు పెంచాల నియన్‌జిసి చైర్మన్, నందలూరు జడ్‌పి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక హై స్కూల్ లో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహిం చారు. చెట్లు విలువ తెలియక కొందరు వాటిని తెగనరుకుతూ పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరీ బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిపేరుమీదు ఒక మొక్కను నాటి అది వృక్షం అయ్యేంత వరకు పరిరోఇంచే బాధ్యత తీసుకోవాలని అన్నారు. పర్యావరణం కాలుష్యం కాకుండా పరిరక్షించాని అన్నారు.కార్యక్రమంలో ఎన్‌జిసి చైర్మన్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, కన్వీనర్ వరప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ ఉపేంద్ర, ఉపాధ్యా యులు, కమిటీ మెంబెర్స్, విద్యార్థులు మహేంద్ర, ప్రియదర్శిని, నాగేంద్ర, అయేషా, సుహానా, భాగ్యప్రభాకర్‌లు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

మహారాజశ్రీ రాజంపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ ఊకోర్టులో

O.S.No. 5/2023

షేక్ మహబూబ్ జాన్, W/o మహబూబ్ భాషా, విద్యుత్ నగర్, రాజంపేట పోస్టు & మండలం, అన్నమయ్య జిల్లా. ...వాది

Vs

(D-2) షేక్ నసీబ్ జాన్, W/o మహబూబ్ బాషా, భారత్ సినిమా థియేటర్ దగ్గర, ప్రొద్దుటూరు పోస్టు & మండలం, కడప జిల్లా. ...ప్రతివాది

2వ ప్రతివాదికి నోటీసు

మీ పెద్దల ఆస్థికి సంబందించిన ఆస్థి భాగ పరిష్కార నిమిత్తం, వాది మీ పైన పై తెలిపిన దావా పై కోర్టులో దాఖలు చేసియున్నారు. మీకు సదరు రాజశ్రీ కోర్టు నుండి సమన్లు పంపినా మీరు కోర్టుకు హాజరు కాలేదు. సదరు కేసు పై కోర్టులో 28-08-2024 న ఉదయం 10:30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు పై తేదీన సదరు కోర్టులో స్వయంగా గాని, ప్లీడర్ ద్వారా గాని హాజరై జవాబు దాఖలు చేసుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల సదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//

ఎస్. కృష్ణ కుమార్,

ఎస్. గిరీష్ కుమార్,

న్యాయవాదులు,రాజంపేట.

స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

ఐద్వా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఐద్వా ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సిఐటియు నాయకులు హరిశర్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు భాగ్యమ్మ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పురుషులే కాకుండా మహిళలు సైతం పోరాడి ప్రాణాలు అర్పించారని అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయిరాణి, సరోజినిదేవి, కెప్టన్ లక్ష్మీసెహగల్ లాంటి మహిళలు ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల్లో ఉన్నారని గుర్తు చేశారు. కానీ నేడు మహిళలు, చిన్న పిల్లలపై అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని, అవి ఆగినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని వివరించారు. బాలికల విద్య పట్లకూడా శ్రద్ధ వహించాలని కోరారు. రమ్యశ్రీ, సాత్విక, నవీన్, కుమారి, కీర్తి లు దేశభక్తి గీతాలు ఆలపించారు.విజయ్ కుమార్, యశ్వంత్ లు ప్రతిజ్ఞ చేయించారు. హరిశర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేయగా పిల్లలందరికీ చాక్లెట్స్, బిస్కెట్స్, అరటి పండ్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఐద్వా సభ్యులు ఎస్ రెడ్డి ప్రసన్న, జి.అంజలి,ఎ. గాయత్రి, వి.లక్ష్మి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

గ్రామాల అభివృద్ధికి పారిశుధ్య కార్మికులే మూలపురుషులని నిమ్మనపల్లె సర్పంచ్ పాపులమ్మ మల్లప్ప, రెడ్డివారిపల్లె సర్పంచ్ నూతనకాల్వ రెడ్డమ్మ నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్‌లు వారి గ్రామంలోని పారిశుధ్య కార్మికులను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాపులమ్మ, మల్లప్ప మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల పాత్ర గ్రామాల అభివృద్ధిలో అత్యంత కీలకమని అన్నారు.గత కొన్ని సంవత్సరాల నుంచి వారికి నెల నెల జీతాలు కూడా సక్రమంగా అందడం లేదని తెలిపారు. కార్మికుల జీవితాలు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని ప్రభుత్వం వారికి జీవిత బీమా, ప్రత్యేక ఆరోగ్య సదుపాయాలు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం బస్టాండ్ కూడాలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పాపులమ్మ, నూతన కాల్వ రెడ్డమ్మ, సుబ్రమణ్యం, ఉషారాణి, వరలక్ష్మి, మహదేవ రెడ్డి, శ్రీవాణి నవీన్, రెడ్డప్ప, కూటమినాయకులు శ్రీపతి, కాసిం ఖాన్, ప్రదీప్ సింగ్ పాల్గొన్నారు.

ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు

ప్రజాశక్తి-సుండుపల్లె

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

మండలంలోని నూతన ఎస్ఐగా శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌కెఎం హుస్సేన్ కడప టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పైన తన దృష్టి సారిస్తానని ప్రజలు సమస్యలను తన దృష్టికి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించడానికి తమ వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఉన్నత అధికారుల నుంచి వచ్చినటువంటి సమస్యలను కూడా తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. మండలంలో ఎర్రచందనం అక్రమరవాణా, పేకాట, కోడిపందెలు వంటివి జరగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా మండలంలో ఉన్నటువంటి రౌడీ షీటర్ అప్పుడప్పుడు కౌన్సిలింగ్ ఇచ్చి మండలాన్ని ప్రశాంతంగా ఉండే విధంగా చూస్తానని చెప్పారు.

కలకడ సిఐగా గురునాథ్

సిఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న గురునాథ్

ప్రజాశక్తి-కలకడ

కలకడ నూతన సిఐగా ఎస్.గురునాథ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సిఐ శ్రీనివాసులు బదిలీపై విఆర్ వెళ్లడంతో ఆ ప్రాంతానికి చిత్తూరు ఇంటెలిజెన్సీ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. కలకడ సర్కిల్ పరిధిలో ఉన్న మండలాలలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా గట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్కిల్ పరిధిలో దొంగతనాలు, పేకాట, సారా అమ్మకాలులాంటి వాటిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

పేదలకు అందుబాటులోకి ఖరీదైన వైద్యం

-టిడిపి ఇన్‌ఛార్జి 'ముక్కా', ఎమ్మెల్యే శ్రీధర్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు ఖరీదైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడం హర్షణీయమని టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో హృదయానికి రక్ష విభాగాన్ని రూపానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులలో పేద ప్రజలకు నూతన వైద్య ఆవిష్కరణలను ప్రభుత్వం తీసుకురావడం గొప్ప విషయమనిఅన్నారు. నలభై వేలు ఖరీదు చేసే ఇంజెక్షన్‌ను పేదలకు అందించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి, బాధ్యతకి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు తీర్చడంలో మెరుగైన పాలన అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బ్రహ్మకుమారి, కూటమి నాయకులు కట్టా గుండయ్యనాయుడు, ఎన్ఎస్ఆర్, సుబ్బరాయుడు తాతంశెట్టి నాగేంద్ర, బి.చల పతి, తిరుపాలు, అరవింద్, రవికుమార్‌రాజు, హేమరాజ్, కొమ్మ శివ పాల్గొన్నారు.

రక్ష విభాగాన్ని ప్రారంభిస్తున్న రూపానందరెడ్డి, శ్రీధర్

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

- ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-చిన్నమండెం

మండల పరిధిలోని తూర్పుపల్లి క్రాస్ దగ్గరగా గురువారం ఉదయం రెండు బైకులు ఢీకొన్న ఘటనలో కదిరివాండ్లపల్లెలో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయుడు రెడ్డిప్రసాద్(48) అక్కడికక్కడే మృతి చెందారు. రాజస్థాన్‌కు చెందిన ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయానికి ఇంటివద్ద నుంచి రాయచోటికి వస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్‌రెడ్డి జరిగిన ప్రమాద సంఘటనను చూసి వెంటనే స్పందించి చూసి 108, పోలీసు, వైద్యాధికారులుకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అప్పటికే టీచర్ రెడ్డి ప్రసాద్ మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన వారిని తిరుపతి రుయాకు అంబులెన్స్ మాట్లాడి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం రాయచోటి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.